జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 11, జనవరి 2025 పేజీలు 9





గ్రామ అభివృద్ధిలో శ్రీమంతుడిగా సేవలు
శ్రీరామ్ ఫౌండేషన్ తో విద్య ,ఆరోగ్య సేవలు
పార్టీ విధేయతకు మారుపేరు
శ్రీరామ్... బీజేపీ పార్టీ లో
ఉమ్మడి జిల్లా స్థాయిలో తనదైన ముద్ర
పార్టీ అభివృద్ధిలో జాతీయ నేతల మన్ననలు
గ్రామీణ వికాస అభివృద్ధికి కమల వికాస
పురోభివృద్ధి కి పరుగుల శ్రీరాముడు
దామెర మండల అభివృద్ధి అంటేనే
శ్రీరామ్.. శ్రీరామ్ అంటేనే బిజెపి..
జిల్లా స్థాయిలో గ్రామీణ స్థాయిలో
పార్టీని అభివృద్ధి చేస్తున్న
నేతకే జిల్లా
అధ్యక్ష పదవిలో
ముందడుగు



# అందరివాడు..
# మన గురిజాల

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 10. ప్రజా జ్యోతి. సామాజిక సేవ ప్రజాసేవలో అందరి వాడిలా మన్ననలు పొందుతూ శ్రీమంతుడిలా దామెర మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ భారతీయ జనతా పార్టీ కమల వికాసానికి అనునిత్యం పార్టీ అభివృద్ధిలో ముందడుగు ఉంటూ..

2 లో..












# అందరివాడు.. మన గురిజాల



మొదటి పేజీ తరువాయి

పతి కార్యకర్త గడప తన గడపల అనుకుంటూ ముందుంటున్న నేత గురిజాల శ్రీరామ్ రెడ్డి అనేది ప్రతి ఒక్కరి నోటి మాట. తండ్రి దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ అభివృద్ధిలో సుపరిపాలనే ధ్యేయంగా తండ్రి నేర్పిన అడుగులో శ్రీరాముడిల నడుస్తూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయిగా రాజకీయ ఓనమాలు నేరుస్తూ ప్రతి ఒక్కరి నోట శ్రీరాముడే మా నాయకుడు అంటూ మన్ననలు పొందుతూ పార్టీ విధేయుడుగా ఉంటూ భారతీయ జనతా పార్టీకి జాతీయ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ప్రస్తుత ఎంపీ రాజేందర్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ ఆశీస్సులతో ఉస్మానియా యూనివర్సిటీ స్థాయిలోనే భారతీయ జనతా పార్టీని విద్యను అభ్యసిస్తూనే ఆర్ఎస్ఎస్ భావ జాలంతో ముందుకు నడిపించిన ధీరుడు శ్రీరామ్ రెడ్డి అనే సందేహం లేక పోలేదు. ఉన్నత చదువులు చదువుతూనే భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి పల్లె నుండి పట్టణ స్థాయి వరకు అభివృద్ధి చేసే దిశలో మొదటగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండల గ్రామ కార్యదర్శిగా రాజకీయ ప్రస్తావన మొదలై మండల అధ్యక్షుడిగా జిల్లాల పునర్విభజనలో నూతన మండలాల ఏర్పాట్లు 2007 ఏర్పడిన దామెర మండల అధ్యక్షుడిగా పార్టీ విధేయుడిగా నియామకమై దామెర గ్రామ రెండో సర్పంచిగా అత్యధిక మెజార్టీతో ఎంపికై తెలంగాణ రాష్ట్రంలోనే టిఆర్ఎస్ పార్టీ హవా ఉన్నప్పటికీ అన్ని పార్టీల మద్దతు కలిగి ఉండి తన ప్రత్యేక ముద్రతో అలుపెరుగని అభివృద్ధిలో హనుమకొండ జిల్లాలోనే దామెర మండలాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లిన ఘనుడు శ్రీరామ్ రెడ్డి అని ప్రతి గడప మాట. రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగి ఉండి భారతీయ జనతా పార్టీ తన ఇంటి పార్టీగా మారిన విధంగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ జిల్లా స్థాయిలో బిజెపి ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ బిజెపి గ్రామం కంచుకోటగా ఏర్పర్చిన అందరివాడు అనే చెరుగని ముద్ర వేసుకున్న మనసున్న మహారాజుగా ఉంటూ ప్రజల మనిషిగా ఎదిగిన నేత అని పలువురు కొనియాడుతూ జాతీయ నేతల మననాలను పొందిన ఏకైక వ్యక్తిగా జిల్లాలోనే ప్రథముడు ఏ స్థాయిలో చూసిన పార్టీని బలోపేతం చేయుటలో గ్రామీణ నేపథ్యం కలిగిన నాయకులే క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా పట్టణ ప్రాంత వాసులకే అధ్యక్ష పదవి రేసులో ఉండటం నేడు గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతం లేకపోవడంలో అతిశక్తి లేదు. ఈ నేపథ్యంలో గ్రామీణ స్థాయిలో పట్టున్న నేత  గురజాల శ్రీరామ రెడ్డికి అధ్యక్ష పదవి ఇస్తే జిల్లా స్థాయిలోనే ఉన్న మండల గ్రామీణ స్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతమవుతుందని అతిశయోక్తి లేదు. అంటూనే పలువురు నేతలు సైతం గురుజాలకే జిల్లా అధ్యక్ష పదవి అప్పగించాలనే ముందస్తు ఆలోచనలో పార్టీ ఉండడంతో అధ్యక్ష రేసులో గురుజాల శ్రీరామ్ రెడ్డి ముందు వరుసలో ఉన్న మాట నిజమే. గ్రామీణ ప్రాంత బిజెపి నాయకులు శ్రీరామ్ రెడ్డికి మొగ్గు చూపుతున్నారనేది బహిరంగంగానే చర్చలు జోరందుకున్నాయి. ఏదేమైనా శ్రీరామ్ రెడ్డి జిల్లా అధ్యక్ష పదవి చేపట్టడం ఖాయంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా కోర్టులో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**పండగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు .**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జనవరి 10.**

అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వుండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్త పి. నారాయణ బాబు అన్నారు. తెలుగు వారి పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళా సిబ్బంది మరియు న్యాయవాదులు రంగవల్లులతో కోర్టు ప్రాంగణాన్ని మెరిపించారు. విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవనీయులు శ్రీ కే. జయరాం రెడ్డి , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అనితావని , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కే. సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్ , న్యాయవాదులు శ్రీ పగడాల



ఆనందరావు , ఎన్. విష్ణువర్ధన్ రావు , పరమేశ్వర్ , సీనియర్ అడ్వకేట్ బేగ్ , మంగళంపల్లి రాజకుమార్ , శ్రీ ఎన్. ప్రశాంత్ గారు, పరానంది సురేందర్ , ఎం.డి. రఫీక్ , శ్రీమతి కే. అక్షయ గారు, శ్రీమతి జి. ప్రియాంక , మచ్చ వసంత , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**గణపురం,ప్రజాజ్యోతి జనవరి 10**



గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి గౌడ్ ల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నారులు పాఠశాల ప్రాంగణంలో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరత, కే కుమారస్వామి జి దేవేంద్ర కే జలందర్ ఎం శ్రీధర్ జి స్వర్ణలత డి చంద్రమౌళి సుస్మిత లు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయాలి

**అయా గ్రామాల ప్రజలు**

**మహాముత్తారం,జనవరి 10. ప్రజాజ్యోతి**

మండలంలోని కొర్లకుంట గ్రామపంచాయతీలోని చిన్న తండా, లంబాడిపల్లి, శ్రీపాద కాలనీలను కలిపి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు కొర్లకుంటలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.ప్రభుత్వం తమ వినతిని స్వీకరించి, అన్ని అర్హతలు ఉన్న తమ తండాలను కలిపి తక్షణమే గ్రామపంచాయతీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని కోరారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయితీ లో వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట మాజీ ఉపసర్పంచులు తిరుపతి, సమ్మయ్య, గ్రామస్తులు కండెల శ్రీను, అర్జున్, రామ్ సందేశ్, ఉదయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వేయి గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10** ఫిబ్రవరి 7న జరిగే వేయి గొంతులు లక్ష డప్పుల బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు.గణపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వ్యవస్థాప కులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట తప్పినందుకు మాదిగల సత్తా చాటుకోవడానికి లక్ష డబ్బులు వెయ్యి గొంతుక ల బహిరంగ సభ ఫిబ్రవరి 7న బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నేతలు ఈ సందర్భంగా అన్నారు. డప్పు కళాకారుల రథయాత్ర గణపురం మండలానికి చేరుకోగా గణపురం మండలం ఇన్చార్జి బొల్లి బాబు ఘనంగా స్వాగతం పలికారు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్ర మౌళి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతిల ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్ పులిపాక ప్రతాప్ బిజెపి నాయకులు మంద మహేష్ కట్ల శంకరయ్య సొన్నాయిల వెంకటేష్ తిక్క రవి కోయిల కార్తీక్ చిలువేరు ఉదయాకర్ మోరే ప్రేమ సాగర్ కుక్కముడి కుమార్ దుప్పటి అంజి ఆలూరు మిన్ను డప్పు కళాకారులూ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డోర్నకల్ సీఐ భూక్య రాజేష్

**క్రీడలతోనే యువతకు మానసికోల్లాసం**

**డోర్నకల్ జనవరి 10 (ప్రజాజ్యోతి)...** క్రీడలు శారీరక మానసికోల్లాసానికి దోహదం చేయడంతో పాటు యు వకుల మధ్య స్నేహభావం, ఐకమత్యం పెరుగు తాయని డోర్నకల్ సీఐ అన్నారు. శుక్రవారం డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస గ్రామం లో శ్రీరామ్ యూత్ క్రికెట్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ భూక్య రాజేష్ మాట్లాడుతూ.. యువ కుల్లో సోదర భావంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు.ఆటల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు.నేటి యువత చెడు వ్యసనాల పట్ల ఆకర్షితులు కాకుండా ఇలాంటి టోర్నమెంట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీరామ్ యూత్ ను నిర్వాహకులను డోర్నకల్ సీఐ రాజేష్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ బొబ్బలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు గందు బాబు, సింకిస దొరవారు, కాసర్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఆంగోత్ వెంకన్న, ములకలపల్లి లాలయ్య, దోమలకిరణ్, డిస్ బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా రామెల్ల.శేఖర్

**జిల్లా కౌన్సిల్ మెంబర్ గా బొల్లె.సునీల్**





**వెంకటాపురం జనవరి 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా బాధ్యులు రంగా కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సమావేశంలో వెంకటాపురం మండలానికి చెందిన రామెల్ల. శేఖర్ ను మండల అధ్యక్షుడిగా,బొల్లె.సునీల్ ను జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా పార్టీ పదవులకు ఎంపికైన నాయకులు మాట్లాడుతూ..పార్టీకి మా మీద ఉన్న నమ్మకంతో మండల,జిల్లా బాధ్యులుగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు,పదవి రావడానికి సహకరించిన మండల పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మొత్తంలో గ్రామపంచాయతీలను కైవసం చేసుకునే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

**వెంకటాపురం జనవరి 10 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి.కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ..విద్యార్థులు బాల్య దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తో పాటు ఇతర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఎస్సై కొప్పుల.తిరుపతిరావు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎస్సైగా సాంబమూర్తి.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 10.**



శుక్రవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు జిల్లాలో నలుగురు ఎస్.ఐ.ల బదిలీలు జరిగినాయి. అందులో భాగంగా భూపాలపల్లి సిసిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ సాంబమూర్తి ని భూపాలపల్లి స్టేషన్ ఎస్.ఐగా నియమించినట్లు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వీరు త్వరలో బాధ్యతలు చేపట్టారు.

## తూము సుశీలమ్మకు సిపిఐ (ఎం) నివాళి

**మరిపెడ, జనవరి10(ప్రజాజ్యోతి)**

మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో సిపిఐ(ఎం)నాయకులు అమరజీవి తూము మల్లయ్య మాతృమూర్తి సుశీలమ్మ(75) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెమృతి సిపిఐ(ఎం)దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ఆమె మృతదేహానికి సిపిఐ(ఎం)జిల్లా నాయకులు అలవాల వీరయ్య సుశీలమ్మకు ఘన నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబాన్ని కి అండగా ఉంటామని తెలిపారు. సిపిఐ (ఎం)నాయకులు దొంతు సోమన్న, పాల్వాయి రామన్న,సోమన బోయిన రాంబాబు కేతమ్మ,గంగాధర రమేష్, పొడుగుగొంటివెంకన్న,బాణాలఎల్లయ్య, పాల్గొన్నారు.

# లహరి పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి పండుగ ఉత్సవాలు





**కరస్పాండెంట్ రవిచంద్ర.**
**రాయపర్తి, జనవరి 10 ,ప్రజా జ్యోతి.**

మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని రెస్పాండెంట్ రవిచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పురస్కరించుకొని పాఠశాలలో మందస్తుగా సంక్రాంతి పండుగ ఉత్సవాలలో భాగంగా భోగిమంటలు, పిండి వంటలు చేయడం, బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం, పూరి గురుషణ్ ఏర్పాటు చేయడం గాలిపటాలను ఎగరవేయడం, సంక్రాంతి ముగ్గులు రంగురంగులుగా వేయడం, గంగిరెద్దులు హరిదాసులో కీర్తనలు విద్యార్థులు నటింపజేయడం మొదలైన కార్యక్రమాలను విద్యార్థులతో నటింప చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మోక్షిత్ హరిదాసులుగా నటించడం సుశాంత్ హర్షవర్ధన్ రైతులుగా, రాజేశ్వరి సోది చెప్పే అమ్మాయిగా నటించారు. ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, సబిత, శ్వేతా ,భాగ్యలక్ష్మి, జ్యోతి, పూజ, అన్నపూర్ణ ,అనురాధ, స్వర్ణలత, జరిన, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రొబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10** గణపురం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ముగ్గుల పోటీలు, పతంగుల ఎగురవేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థినిలు వివిధ రకాల ముగ్గులను పాఠశాల ప్రాంగణంలో వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ముగ్గులతో నిండిపోయింది. ముగ్గుల పోటీలో పతంగుల ఎగరవేతలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్, కరస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్, డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్ సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు

**మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి**
**-సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగరంగ వైభవంగా రంగవల్లుల పోటీలు..**
**సంగెం,(ప్రజాజ్యోతి):**

ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు అని,మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ కాక మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలు విద్యార్థులలో ఎంతగానో ఆసక్తిని రేకెతించాయి.విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను రూపొందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంగెం మాజీ ఎంపిపి కళావతి హాజరై ప్రధమ,ధ్వితీయ,తృతీయ,ప్రత్యేక బహుమతులను ప్రకటించి అందజేశారు.సాంప్రదాయ కళలు,సాంస్కృతిక విలువలు,ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ఇలా అనేక అంశాలను ఆధారంగా చేసుకుని రంగవల్లులు రూపొందించారు.ఈ పోటీల్లో విద్యార్థులు తమ మిత్రులతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు.ఇది వారిలో సహకార స్ఫూర్తిని పెంపొందిస్తుంది అని,కళాశాల ప్రిన్సిపాల్



కాక మాధవరావు పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారా విద్యార్థులలో కళాత్మక నైపుణ్యాలు పెరుగుతాయని,సామాజిక స్పృహ పెరుగుతుందని,కళాశాల సీనియర్ అధ్యాపకురాలు బండి విజయ నిర్మల విద్యార్థులను ఉద్దేశించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంధపాలకులు రాజ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ సుధీర్ కుమార్,అధ్యాపకులు బుచ్చిరెడ్డి, అనిల్ కుమార్,పవన్ కుమార్, కుమారస్వామి, యాకసాయిలు,రాఖీ,కుమారస్వామి చిరంజీవి, మాధవి,అక్రమ్ అలీ,పద్మ,రమాదేవి,సదయ్య,శివ,లక్ష్మి,సంగీత,విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు

## నాపాక ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**చిట్యాల ( ప్రజా జ్యోతి) జనవరి 10**,మండలంలోని నైన్ పాక లోని నాపాక సర్వతోభద్ర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో విశ్వహిందూ పరిషత్ నాయకులు నేరెళ్ళ రామకృష్ణ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఏకశిలా దేవాలయం అయిన నాపాక ఆలయాన్ని తొలి శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి వెలుగు తీసుకొచ్చి అభివృద్ధి అభివృద్ధి చేశారని అన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందన్నారు. ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయాన్ని అభివృద్ధి చేసి ఆలయాన్ని ప్రపంచ నలుమూలల గుర్తించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో టేకుమట్ల శివ రామాంజనేయ స్వామి ఆలయ అర్చకులు ఉన్నల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలి

**ఆధ్యాత్మిక ,సాహితి, క్రీడల పట్ల సామాజిక బాధ్యత కలిగి ఉండాలి**
**ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి .**
**రాయపర్తి ,జనవరి 10, ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన కబడ్డీ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొని,క్రీడాలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని- రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు. మొదటి ఆటలో క్రీడాకారులతో పాటు కబడ్డీ ఆట ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను సంక్రాంతి పర్వదినం సందర్భంగా,జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు,సాంప్రదాయ క్రీడా ఆయన కబడ్డీ నిర్వహించడం సంతోషదాయకమని, నేటి యువతలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు, ఆధ్యాత్మిక సాహితి క్రీడల పట్ల అందరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన క్రీడాకారులు గెలుపును నిలుపుకోవాలని,ఓడినవారు గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,ప్రధనోపాధ్యాయులు కృష్ణా మూర్తి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాద ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రేడ్డి, తాజా మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## మాదిగ కళాకారుల బస్సు యాత్రను జయప్రదం చేయండి

**- ఫిబ్రవరి 7న వెయ్యిగొంతులు లక్ష డప్పుల మహాసభకు తరలిరండి**

**వెంకటాపురం జనవరి10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం సుప్రీం కోర్టు తీర్పు కనుగుణంగా మాదిగల చిరకాల వాంఛ ఏబిసిడి వర్గీకరణను తొందరగా చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో సంఘం మండల అధ్యక్షుడు తోకల.శివ మాదిగ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మండల ఇంచార్జ్ వావిలాల.సాంబశివరావు మాదిగ పాల్గొని మాట్లాడారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద.కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల11న ప్రారంభమై ప్రతి మాదిగ పల్లెకు వస్తున్న మాదిగ కళాకారుల బస్సు యాత్ర విజయవంతం చేయాలని అన్నారు.ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే వెయ్యి గొంతులు,లక్ష డప్పుల మహాసభకు మాదిగ గ్రామాల నుండి ప్రతి ఒక్కరూ డప్పు సంకనేసుకుని మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు.హైదరాబాద్ నడిబొడ్డున వెయ్యిగొంతులు,లక్ష డబ్బులతో దండోరా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి,వర్గీకరణ వ్యతిరేకించే వర్గానికి మాదిగల సత్తా తెలిసేలా కనువిప్పు కలిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు యాసం.మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వేల్పుల.మనోజ్ మాదిగ,ప్రధాన కార్యదర్శి గుద్దేటి.చంటిమాదిగ,సీనియర్ నాయకులు కోగిల.మల్లికార్జున్ మాదిగ,గ్రామ అధ్యక్షులు చెన్నం.వంశీ,గుగ్గిళ్ళ కళ్యాణ్, శ్రీను,ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**మహా కుంభాభిషేకం పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**
**దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్**

**కాళేశ్వరం జనవరి10(ప్రజాజ్యోతి)**



కాళేశ్వరం లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ అధికారులకు సూచించారు. శ్రీ కాళేశ్వరం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 7 నుండి 9 వరకు కాలేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాకుంభాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని వారికి ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేయాలని అలాగే మే నెలలో జరిగే సరస్వతి పుష్కరాల వరకు పెండింగ్లో ఉన్న పనులన్నీ కంప్లీట్ చేసి ఆయా శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో దేవాదాయ శాఖ అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కుంభాభిషేకానికి రాజగోపురంపై ఒకేసారి 20 మంది వరుసగా నిల్చడానికి ఏర్పాట్లు చేయాలని ప్రతిరోజు సుమారు పొరుగు రాష్ట్రాల నుండి 50 వేల మందికిపైగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుందని వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించాలని రద్దీదృష్ట ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు అంబులెన్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. బట్టలు మార్చుకునే గదులు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని జన సందోహం ఉండే చోట చలువ పందిళ్లు వేయించాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల వాలంటీర్ల సహాయం తీసుకోవాలని అన్ని శాఖలు టీం వర్క్ చేసి విధుల్లో నిర్లక్ష్యం అని చెప్పకుండా ఉండాలని అన్నారు. మళ్లీ తాను కుంభవిశేకానికి వస్తానని మిగిలిన పనులను పూర్తి కావాలని నేషనల్ హైవే కుదురుపల్లి వద్ద డివైడింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అగనం కలెక్టర్ విజయలక్ష్మి, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈవో మారుతి, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిపిఓ వీరభద్రయ్య, భూపాలపల్లి ఎవిస్పీ బోనాల కిషన్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, తోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ ను తొలగించాలని మున్సిపల్ టిపిఓ గారికి వినతి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 10.**



భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కారల్ మార్క్స్ కాలనీ 25 వ వార్డులో ఉన్న సెల్ టవర్ ను తొలగించాలని, అదేవిధంగా మంచినీటి సరఫరా కల్పించాలని, అంతర్గత సమస్యలు పరిష్కరించాలని, కోతులు కుక్కలు బెడద నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్లతోకూడిన వినతి పత్రాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ.. 25వ వార్డులో ఉన్న సెల్ టవర్ వల్ల ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని దాని నుండి వచ్చే రేడియేషన్ వల్ల ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాన్ని తొలగించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించడం లేదన్నారు.. అంతేకాకుండా రెన్యువల్కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు సెల్ టవర్ నుతొలగించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు సమయపాలన పాటించకుండా రావడం వల్ల కాలనీవాసులు నాన ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు.. వచ్చిన నీరు కూడా ఎక్కువ సమయంరాకపోవడం మూలాన ఎటు సరిపోవడం లేదన్నారు.. కొంత ఎక్కువ సమయం కేటాయించాలని విన్నవించారు.. కోతుల కుక్కల బెడద నుండి కాలనీవాసులను రక్షించే ప్రయత్నం చేయాలన్నారు..అంతేకాకుండా కాలనీలో అంతర్గత సమస్యలను పరిష్కరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, సిపిఐ 25వ వార్డు శాఖ సహాయ కార్యదర్శి యాకూబ్ పాషా, రాజేందర్, పల్లెల రజిత, పెద్దమామల సంధ్య,నాగచందన, తో పాటు 25 వ వార్డు శాఖ సభ్యులు పాల్గొన్నారు

## గణపురం మండల బిజెపి ప్రెసిడెంట్ ఎంపిక మండల కేంద్రంలో ర్యాలీ బాణాసంచా కాల్చి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10**



గణపురం మండల బిజెపి అధ్యక్షులుగా ఊర నవీన్ రావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి , జిల్లా సభ్యత్వ కన్వీనర్ జన్నే మొగిలి పాల్గొని నూతనంగా ఎన్నికైన నవీన్ రావు ను ఘనంగా సన్మానించారు. అనంతరం బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పాపిరెడ్డి,దామోదర్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిశెట్టి పున్నమ్ చందర్ మండల బూత్ అధ్యక్షులు రాజశేఖర్, హరిలాల్,మొగిలి, నరేందర్, రమేష్, నరేష్, భారతమ్మ, సాయి, జశ్వంత్,
వంశీ కార్యకర్తలు కృష్ణ రెడ్డి, రాజశేఖర్,అరుణ, భార్గవ్, శివ, సంపత్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారా దర్శనం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 10,** మండలంలోని లైన్వక గ్రామంలో శ్రీ సర్వతోభద్ర నాపాక లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. వారి వెంట మాది జెడ్పిటిసి గొర్రె సాగర్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఖమ్మం క్రాంతి కుమార్ రెడ్డి కట్టెకుల రాజు రామ్ రెడ్డి ఐలయ్య రాఘవరెడ్డి సమ్మయ్య రాజు గోపి ప్రభాకర్ రమేష్ రాజేందర్ నగేష్ తదితరులు ఉన్నారు



## కాళేశ్వరం ఎస్సై గా తమాషా రెడ్డి

**కాళేశ్వరం జనవరి 10(ప్రజాజ్యోతి)**



కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పై కిరణ్ ఖరే ఉత్తర్వులు జారీ చేశారు. పలిమెల ఎస్సైగా విధులు నిర్వర్తించిన తమాషా రెడ్డి బదిలీ పై కాళేశ్వరం వచ్చారు. సోమవారం ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**కాళేశ్వరం జనవరి10(ప్రజాజ్యోతి)**



పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ రామాలయంలో ఉదయం 4.30 గంటలకు ఉత్తరద్వార గుండా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ అర్చక బృందం గరుడ వాహనంపై సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులకు తిరుప్పావై సేవా కాలం,చతుర్వేద పారాయణం, నవహారతులు , విశేష పూజలు నిర్వహించారు. ఉత్తరద్వారం ద్వార భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ మారుతి,స్తానికులు,భక్తులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరోసారి అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి



**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 10,** కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి చైర్ పర్సన్ మార్కెట్ కమిటీ చిట్యాల ఎన్నికయ్యారు. శుక్రవారం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా ఆర్డర్ కాపీని అందుకున్నారు. నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు

## క్యాలెండర్ ఆవిష్కరణ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 10,** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శుక్రవారం సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ చేతుల మీదుగా అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కార్యదర్శి, కట్కూరి నరేందర్ ప్రధాన కార్యదర్శి ఎంకం కిషోర్ సరోజన రాజేష్ రమణ రఘు మహేందర్ లు పాల్గొన్నారు.

## కాళేశ్వరం దేవస్థానం స్థాయిని పెంచాలి

**కాళేశ్వరం జనవరి10(ప్రజాజ్యోతి)**

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవాలయం స్థాయిని పెంచాలని మండలకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేత రాజబాబు దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆలయ స్థాయిని పెంచి సహాయ కమిషనర్ హోదా కల్పించాలని ఆయన కోరారు. అలాగే ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గూర్చి ఆయన వివరించారు.



# మరిపెడ హైస్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**మరిపెడ,జనవరి 10(ప్రజాజ్యోతి)**

మరిపెడ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ముందస్తు గా తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పాఠశాల ఆటస్థలంలో గాలిపటాల పోటీలు నిర్వహించారు.తదుపరి గాలిపటాల ఎగరవేతలో ప్రథమ బహుమతి రాకేష్, ద్వితీయ బహుమతి ఆఫ్రిద్,తృతీయ బహుమతి రెహమాన్ అలాగే ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి అనూష శరణ్య,ద్వితీయ బహుమతి సాయి ప్రసన్న మానస,ఆఫ్రీన్,నందిని లకు తృతీయ బహుమతి ప్రదానం చేయడం జరిగింది.విద్యార్థినీ విద్యార్థులు రకరకాల పూలతో,గొబ్బెమ్మలతో,పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు



వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయులు జనార్ధనా చారి,దేవుల,శ్రీశైలం,నెహ్రూ, స్వప్న,ప్రకాష్,శౌరి,రమేష్ రెడ్డి,లెనిన్, ప్రసాదరావు,సారయ్య,జహేదా బేగం, సురేష్,బాబురావు,అనిత,రాజకుమారి,మంజుశ్రీ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**మంగపేట, జనవరి 10(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు పండగల విశిష్టత సాంప్రదాయాలు సంస్కృతిల విషయాలు.అర్థమయ్యేలా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సమక్షంలో భోగిమంటలు,హరి



దాసులు,రంగవల్లులు, కోలాటాలు,సోది చెప్పడం,విద్యార్థులు గాలిపటాలు ఎగరవేయడం లాంటిహోకార్యక్రమాలతో పండగ వాతావరణంహో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ ప్రిన్సిపాల్ రావుల రాజేశ్వర్ రావు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అజాగ్రత్తగా నిలిపిన డిసిఎం ను ఢీకొన్న తుఫాన్ వాహనం

**ప్రమాదంలో ఇద్దరు మృతి ఆరుగురికి తీవ్రగాయాలు**

**కొడకండ్ల / జనగామ, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** జాతీయ రహదారిపై అజాగ్రత్తగా డీసీఎం వాహనం నిలపటంతో ఎదురుగా వచ్చే వాహనాల వెలుతురుకు డీసీఎం వాహనం కనపడక వెనక నుండి వచ్చిన తుఫాను వాహనం డీసీఎంను ఢీకొని ఇద్దరు మృతి చెందగా, ఆరుగురికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. కొడకండ్ల ఎస్ఐ చింతరాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మైదం చెరువు తండా లోని జనగామ సూర్యపేట జాతీయ రహదారిపై అజాగ్రత్తగా డీసీఎం ఐచర్ వాహనం నిలిపి ఉండగా ఎదురుగా వచ్చే వాహనాల లైట్ వెలుతురుకు డీసీఎం వాహనం కనబడక పోవడంతో వెనక నుండి వచ్చిన తుఫాను వాహనం డీసీఎంను ఢీకొట్టడంతో తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న సూర్యపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న, పేరాల జ్యోతి అక్కడికక్కడే మృతి చెందారు. పేరాల ఉషయ్య, పేరాల లక్ష్మి, వంగూరి నరసింహ, పేరాల లావణ్య, పేరాల ఉప్పలమ్మ, పేరాల ముత్యాలుకు తీవ్ర గాయాలు కావటంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడు పేరాల వెంకన్న కుమారుడు పేరాల రాజు ఫిర్యాదు మేరకు కొడకండ్ల ఎస్సై చింతరాజు కేసు నమోదు చేయగా పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



# మంగపేట ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మంగపేట, జనవరి 10(ప్రజా జ్యోతి ):** సంక్రాంతి అనేది సూర్యుడు మకర రాశి లోకి ప్రవేశించడం వల్ల జరిగే మకర సంక్రమణం నే మకర సంక్రాంతి గా తెలుగు ప్రజలు జరుపుకునే ఎంతో ప్రాముఖ్యమైన విశిష్టమైన పెద్ద పండుగ అని,పండుగలు అనేవి మన సంస్కృతి సాంప్రదాయాలు ను మర్చిపోకుండా విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యత ను,విశేషాన్ని తెలియచేయడానికి సందర్భోచితంగా ఉపయోగకరంగా ఉంటాయని మంగపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోదెం మేనక అన్నారు. శుక్రవారం రోజున ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక ,ఉన్నత పాఠశాల విద్యార్థులతో తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా కొత్త పంటలు ఇంటికి వచ్చే సమయానికి చేసుకునే మకర సంక్రాంతి పండుగ సంబరాలను ముందస్తుగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోగిమంటలు ఏర్పాటుచేసి, రంగవల్లులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా అందజేశారు.ఈ సంబరాలలో విద్యార్థులు అందరూ ఎంతో సంతోషంగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి,సామ్రాజ్యం ,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ యం వెంకటస్వామి మరియు ఉన్నత ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్ పంపిణీ



**మంగపేట, జనవరి 10:** ఏజెన్సీ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించి విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలని మంగపేట మండల విద్యాశాఖ అధికారినీ పోదెం మేనక అన్నారు. మండల పరిధిలోని గొందిగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న 20 మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగ్స్ మరియు నోట్ బుక్స్,పెన్సిల్స్ తదితర వస్తువులను నరసింహసాగర్ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి దేవేందర్ ఆర్థిక సహకారంతో అందజేశారు.ఈ సందర్భంగా విరాళం అందించిన దేవేందర్ కి మండల విద్యాశాఖ తరపున,పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల సూక్య ,గ్రామానికి చెందిన శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,జనవరి 10. ప్రజాజ్యోతి:** మహాముత్తారం సబ్ స్టేషన్ లో రెండవ శనివారం 33/11కేవి మెయింటనేన్స్ పనుల దృష్ట్యా ఈరోజు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.కావున మహాముత్తారం సబ్ స్టేషన్ గ్రామాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ అధికారులు కోరారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

**ఎస్సై సుధాకర్**

**మంచి అలవాట్లను అలవర్చుకోవాలి-గుర్రపు రవీందర్.**

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జనవరి 10.**

మంచి అలవాట్ల ను అలవర్చుకొని ఉన్నత శిఖరాల కు చేరుకోవాల ని భూపాలపల్లి ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని మంజునగర్ ఏ.ఎస్.ఆర్ గార్డెన్ లో భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపాల్ హరికృష్ణ ఆధ్వర్యంలో కాలేజి సెలబ్రేషన్ డే ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైకియాట్రిస్ట్ మురళీధర్ భూపాల్ పల్లి ఎస్సైలు సుధాకర్ రెడ్డి, గీత హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ మంచి అలవాటులను అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాట్సాప్ లో వచ్చే తెలియని లింకులను ఓపెన్ చేసి సైబర్ నేరాల బారిన పడవద్దని, ఇబ్బందులకు ఎవరైనా గురిచేస్తే పోలీస్ స్టేషన్ సంప్రదించవచ్చని, ఫ్రెండ్లీగా మీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ మొగిలి, రాజేష్, నరేందర్, నరేష్, ఆనంద్, ప్రవీణ్, రవీందర్, రాజు, రంజిత్, మమత, అనూష, స్వర్ణలత, శేఖర్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.





# యువత వ్యాపార రంగంలో రాణించాలి

**మరిపెడ,జనవరి10(ప్రజాజ్యోతి)**

యువత వ్యాపార రంగంలో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ నారెడ్డి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామం కాలని లో కిరణం దుకాణంను సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ ఎడెల్లి మహేష్-మహీతి, నారెడ్డి కవిత,నారెడ్డి శేఖర్ రెడ్డి,నారెడ్డి రాంరెడ్డి,ఈదుల మహేశ్వరి ప్రభాకర్, లావణ్య,సురేష్,వెంకన్న, సతీష్,సునీత,కృష్ణ,జ్యోతి,లలిత తదితరులు ఉన్నారు.



# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**– వెటర్నీ వైద్య అధికారి డాక్టర్ హెచ్ మనోహర్ కృష్ణ కుమార్**

**మరిపెడ,జనవరి10(ప్రజాజ్యోతి)**

ఉచిత గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్య అధికారి డాక్టర్ హెచ్ మనోహర్ కృష్ణ కుమారు అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలో ఎడ్జర్ల, నీలికుర్తి గ్రామాలలో పశు వులకు చికిత్స శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ కృష్ణ కుమార్ మాట్లాడుతూగోపాల మిత్ర సెంటర్ లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతీ రైతు పశువులు ఈనిన 2 నుండి 3 నెలల లోఎదకు రాగానే ఎద లక్షణాలను గుర్తించి సరైన సమయం లో రైతులు తప్పనిసరిగా మేలు జాతి ఆడ దూడ మాత్రమే జన్మించే విధంగా లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా 90 %మేలు జాతి ఆడ దూడలు పుట్టి పశువుల మంద త్వరిత గతిన అభివృద్ధి చెంది పశు పోషణ మరింత లాభసాటిగా ఉంటుందన్నారు. కృత్రిమ గర్భధారణ చేసిన తర్వాత 90 రోజులకి తప్పనిసరిగా చూడి నిర్ధారిత పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ప్రతి శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరానికి వచ్చిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి 87 పశువులు రాగా 19 ఎదకు రాని పశు వులకి,1ఆవుకికృత్రిమగర్భధారణ,14 గేదెలకు చూడి పరీక్షలు,42 దూడలకుమరియుగేదెలకు నట్టల నివారణ మందులు,11 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు శిబిరంలో పాడి రైతులకు మినరల్ మిక్చర్,నట్టల నివారణ మందులుఉచితంగా పంపిణీ చేసి రైతులకి పాడి పశువులపై పలుసూచనలుచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సోమనాథం ఎల్ ఎస్ ఏ ఎల్లంపేట,తొర్రూర్ ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం.అనిల్,జి.లక్ష్మాధికారి, ఎం శ్యామ్,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి శంకుస్థాపన

**ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి శంఖుస్థాపన**

**కళ్యాణ లక్ష్మీ చెక్కులు,సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే.**

**చెక్కులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న సొసైటీ చైర్మన్ దుర్గాప్రసాద్**

**గార్ల,జనవరి 10(ప్రజా జ్యోతి)**

గార్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుర్గ ప్రసాద్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలపై ఎమ్మెల్యేకు ఆశా వర్కర్ల వినతి**

ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సిఐటీయూ కన్వీనర్ కె.శ్రీనివాస్, యూనియన్ నాయకులు యం.రమణ, పి.రమాదేవి, నమ్మి, చంద్రమ్మ తదితరులున్నారు.



# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ డైరీ ఆవిష్కరణ

**భూపాలపల్లి జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**

టిఈఈ 1104 కంపెనీ (టిజి ఎన్ పిడిసిఎల్) అదనపు కార్యదర్శి కె.రంగారావు ఆధ్వర్యంలో భూపాలపల్లి సూపరిటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)బి.మల్సూర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ యు.రాజుకుమార్, డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్)వెంకటేశం, డివిజనల్ ఇంజనీర్ సి.పాపి రెడ్డికి నూతన పవర్ మెన్ డైరీ-2025ను అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారి చేతులమీదుగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్ జహురొద్దీన్,రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పి.జగదీష్, కార్యనిర్వహణ అధ్యక్షుడు ఒంటేరు మల్లయ్య,అదనపు కార్యదర్శి ఎస్.నర్సింగ రావు,కంపెనీ ఉపాధ్యక్షుడు ఎం.రమేష్,అసిస్టెంట్ సెక్రటరీ జె.శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎల్. కేశవరావు,భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎం.శ్రీధర్ రెడ్డి,కార్యదర్శి కె. శ్రీకాంత్,కార్యనిర్వాహక అధ్యక్షుడు గుర్రం సుమన్, అదనపు కార్యదర్శి కె. నరేష్,కోశాధికారి బి.రాజు, వి.రాము, డి.బాలాజీ,జి.రాజు,తిరుపతి, ఎన్.లావణ్య,టి.సునీత తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టే బోయిన శ్రీనివాస్**

**గార్ల, జనవరి 10(ప్రజా జ్యోతి)**

గార్ల : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని నల్లమల గిరిప్రసాద్ భవనం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ సక్రమంగా జర గలేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయా లని డిమాండ్ చేశారు. రామాపురం మద్దివంచ గ్రామాల రైతుల పొలాలు మూడవ రైల్వే లైన్ క్రింద తీసుకుని వారికి ఇంత వరకు పరిహారం చెల్లించాలేదు, అధికారులు చొరవ తీసుకుని వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. రామాపురం పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మాణం కొరకు సీపీఐ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది అన్నారు. ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం శిలాఫలకాలను ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేయాలని చిసిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కూడా హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారం చేయట్టి యడాది గడుస్తున్నా వంతెన నిర్మాణ ఏర్పాట్ల ఊసే లేదని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, చొరవ తెగిసుకుని వంతెన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా కృషి చేయాలని కోరారు. లేని యెడల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న రాగం రమేష్ ధూపాటి జనార్దన్ పిల్లి వీరయ్య కట్టెబోయిన బిక్షమయ్య దారావత్ వీరన్న సర్వర్ మియా బిక్షం ఇల్లుటూరి వెంకన్న పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశిన రామాలయంలో ప్రత్యేక పూజలు

**– పాల్గొన్న కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ దంపతులు**

**వరంగల్ సిటీ, జనవరి 10 (ప్రజాజ్యోతి):**



శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు డివిజన్ లోని ప్రజలందరిపై ఉండాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆకాంక్షించారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా నగరంలోని రంగశాయిపేట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ దంపతులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పండుగ రోజున భక్తులంతా దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం సాంప్రదాయమని అన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు

**కొడకండ్ల / జనగామ, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** శనివారం నుండి పాఠశాలలకు సంక్రాంతి సెలవుల నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించి విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు స్పెషల్ డిష్ సేమియా తయారు చేసి పెట్టారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొర్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పిత్ర దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో అలాగే మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మసురం వినోద, ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య పాల్గొన్నారు.

# ఏవివి పాఠశాల తరగతి గది నిర్మాణానికి ఐదు లక్షల విరాళం

అందచేసిన కూసం గోవిందరావు, మాధవరావు

వరంగల్ సిటీ, జనవరి 10 (ప్రజాజ్యోతి):



వరంగల్ నగరానికి చెందిన విశ్రాంత లైబ్రేరియన్ కూసం గోవిందరావు మరియు వారి పెద్ద కుమారులు కూసం మాధవ రావులు విద్యాభివృద్ధికై విశేష కృషి చేస్తున్న ఎ.వి.వి ఉన్నత పాఠశాల(ఇ.మీ) నూతన భవన నిర్మాణంలో భాగంగా ఒక తరగతి గది నిర్మాణానికి గాను రూ. 5 లక్షలను విరాళంగా ఏ.వి.వి. విద్యాసంస్థల కరస్పాండెంట్ డా. చందా విజయకుమార్ కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ.వి.వి విద్యా సంస్థ పూర్వ విద్యార్థులు కాకున్నా విద్యపై ఉన్న అమితమైన మక్కువతో విరాళం అందించిన దాతలకు ధన్యవాదములు తెలిపారు. వారు గతంలో ఈ విద్యా సంస్థకు అవసరమైన కంప్యూటర్ ను అడగగానే అందించినట్లు గుర్తు చేశారు. కూసం మాధవరావు గురువు ఏవివి విద్యా సంస్థల పాలకవర్గ సభ్యులు ప్రొఫెసర్ ఎస్.ఎస్.వి.ఎన్ శర్మ మాట్లాడుతూ దానాలన్నింటిలో గొప్పదైనటువంటి విద్యా దానం చేస్తున్న దాత మరియు తమ పూర్వ విద్యార్థి ఐన కూసం మాధవరావుకు ధన్యవాదములు తెలిపారు. మరొక పాలకవర్గ సభ్యులు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఏవివి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఏవివి విద్యా సంస్థల శ్రేయోభిలాషి, కాకతీయ మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మరియు దాత యొక్క బాల్య మిత్రులు డా. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ లో విద్యాభివృద్ధికై విశేష కృషి చేస్తున్న ఏవివి పాఠశాలకు దాతృత్వం అందచేసిన దాతలకు ధన్యవాదములు తెలిపారు. దాతల ఆత్మ బంధువు వరంగల్ పుర ప్రముఖులు అడవాల గిరిధర్ మాట్లాడుతూ తాను ఈ విద్యా సంస్థ పూర్వ విద్యార్థినని ఈ విద్యా సంస్థకు సేవ చేసే భాగ్యం కలగడం తన అదృష్టమని తెలిపారు. దాత మాధవరావు మాట్లాడుతూ తాను ఈ పాఠశాల విద్యార్థి కాకున్నా ఈ విద్యా సంస్థపై తనకున్న అపరిమిత ప్రేమ వలన తన మాతృ మూర్తి పేరుపై విరాళం చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు ఈ విద్యాసంస్థలకు అందచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులకు విదేశీ విద్య, ఉద్యోగం కన్నా ఎన్నో విలువలున్న మన మాతృభూమి లోనే విద్యాభ్యాసం కానీ ఉద్యోగ వృత్తులు కానీ చేయాలని దిశానిర్దేశం చేస్తూ ఈ అవకాశం కల్పించిన విద్యాసంస్థల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఏ.వి.వి సంఘ కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డా. చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంస్థలో చదువుకోకున్నా ఈ విద్యా సంస్థపై ప్రేమతో భారీ విరాళాన్ని అందచేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏవివి పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ప్రస్తుత అకడమిక్ కో ఆర్డినేటర్ వాసుదేవులు మాట్లాడుతూ దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తదనంతరం దాత కూసం గోవిందరావు, కూసం మాధవరావు లను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ కర్త అయిన ఏవివి జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపికి యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ ప్రత్యేక అభినందనలను తెలిపారు. కార్యక్రమంలో ఏ.వి.వి. సంఘ శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, జూనియర్ కళాశాల అధ్యాపక బృందం డా.అనిత, గందె శ్రీనివాస్, సంకతాల సంజీవ, డా. శ్రీధర్, కొడిమ్యాల శ్రీనివాస రావు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎ. సంధ్యారాణి, ఎన్. నవీన్, డా.వై. విజయలక్ష్మి, జి. భాగ్యలక్ష్మి వి. రమాదేవి, జి. వీరేశలింగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ నివేదిక నిర్వహణ



కొడకండ్ల / జనగామ, జనవరి 10 (ప్రజాజ్యోతి) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ సామాజిక తనిఖీ నివేదిక ప్రజావేదిక కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 01-04- 2023 నుండి 31-03-2024 వరకు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జరిగిన పనులపై 02-01-2025 నుండి 09-01-2025 వరకు కొడకండ్ల మండల పరిధిలోని 21 గ్రామాలలో జరుపబడిన సామాజిక తనిఖీ నివేదిక ఆధారంగా శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఈ. జి. సి. డైరెక్టర్ యాకయ్య, ఎ.పి.డి. చంద్రశేఖర్, క్యూ.సి. రాజవర్ధన్, డి.వి.సి. సంధ్య, సి. వో. ప్రణయ్, ఎస్.ఆర్.పి నాగరాజు, ఎంపీడీవో శేషాద్రి సూరి, ఏపీవో కుమారస్వామి, టీ.ఏ. యాకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

– ట్రాఫిక్ సిఐ కే రామకృష్ణ

వరంగల్ సిటీ, జనవరి 10(ప్రజాజ్యోతి):



నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో వరంగల్ ట్రాఫిక్ సిఐ కే రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం వాహన దారులకు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ జి స్కూల్ విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, పాటించని యెడల సంభవించే ప్రమాదాల గురించి తెలియజేస్తూ వాహన దారులకు వివరించారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, తాగి బండి నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, వాహనదారులు తప్పకుండా వాహన పత్రాలు కలిగి ఉండాలని వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను అందరూ తెలుసుకొని ఉండాలని తెలియజేశారు. జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా సురక్షితమైన ప్రయాణాన్ని చేయవచ్చని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడుపుతున్న పలువురు వాహనదారులకు సిఐ రామకృష్ణ గులాబీ పువ్వు నిచ్చి హెల్మెట్ ధరించమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సిఐ తో పాటు మాస్టర్ జి స్కూల్ సిబ్బంది మరియు ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి, హెచ్ సి కుమారస్వామి, రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లిటిల్ మైండ్ హై స్కూల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు..

డోర్నకల్ జనవరి 10 (ప్రజాజ్యోతి)....



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు లిటిల్ మైండ్ హై స్కూల్ పాఠశాలలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు పాఠశాల ఆవరణలో తరగతుల వారీగా అందమైన చుక్కల రంగవల్లికలు వేసి వివిధ రకాల సందేశాలను చాటి చెప్పారు హరిదాసులు గొబ్బెమ్మలు వరి కంకులు,రోడ్డ సేఫ్టీ తదితరాలతో రంగురంగుల ముగ్గులు వేసి చూపరులను ఆకట్టు కొన్నారు. విద్యార్థులు ఈ సందర్భంగా గాలి పటాలు ఎగర వేశారు. ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గోగుల మల్సూర్, డైరెక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ పండుగల విశిష్టతను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలనే ఉద్దేశంతో తమ పాఠశాలలో అన్ని రకాల పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ గోగుల మల్సూర్ మహేశ్వరి దంపతులు భోగిమంట వెలిగించి సంబరాలకు శ్రీకారం చుట్టారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని ముఖ్యంగా సంక్రాంతి పండుగ అంటే రైతులకు ఇష్టమయిన పండగ అని పిల్లలకు కూడా చాలా ఇష్టమని అన్నారు.పాఠశాల ఆవరణను రంగవల్లులతో ముంచెత్తారు. విజేతలకు బహుమతులు అందించారు. ప్రతీ ఒక్కరూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,స్వరూప,నవిత,ఉమ, భవాని, భాగ్యలక్ష్మి, శాంతి, శ్రీలత, సుభద్ర, పాల్గొన్నారు

# తిరుపతి వెంకన్న సన్నిధిలో ఎంపీ రవిచంద్ర

– వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుటుంబ సమేతంగా దర్శనం

వరంగల్ సిటీ, జనవరి 10 (ప్రజాజ్యోతి):

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి తిరుపతిలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కమలాకర్ -రజిత, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమ మహేశ్వరి, శీలం సత్యనారాయణ-లక్ష్మీ,గంగుల సందీప్-డాక్టర్ గంగాభవాని, వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు-డాక్టర్ అర్చిత, రౌతు కనకయ్య -సుధారాణి, మరికల్ పోత సుధీర్ కుమార్-సమంత దంపతులు కలియుగ ఇష్ట దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, ఊసా రఘు, కూసం శ్రీనివాసులు, నర్సింహారావు నాగసాయి రాజశేఖర్, గొల్లమూడి కిరణ్, వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, వలసాల అస్మిత, గంగుల సనవ్, గంగుల సౌరవ్, వద్దిరాజు సహస్రిక, వద్దిరాజు సమర్థ్ తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే కమలాకర్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను వేద పండితులు కండువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలి: ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో,ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు, వేడుకున్నారు.



## యువతకు క్రీడలతో మానసిక ఉల్లాసం

టేకుమట్ల జనవరి 10 ప్రజాజ్యోతి న్యూస్

మండలంలోని అంశాపూర్ గ్రామంలో శుక్రవారం జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సెలవు దినాల్లో విద్యార్థులు యువకులు, క్రీడలపై దృష్టి సాధించాలని అన్నారు. స్నేహపూర్వకంగా ఆటలాడాలని క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మియాపూర్ హరీష్ కుమార్,మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య,మాజీ సర్పంచ్ తోట గటయ్య,నందికొండ రాంరెడ్డి,ఆకోజు వేణు,పెంట రంజిత్ కుమార్,కూచన రవీందర్,రఘు రాజేందర్,సందీప్, రమేష్,రాజు,తరుణ్ గుర్రపు నాగరాజు పాల్గొన్నారు.



# కనుల పండుగగా శ్రీ వీరభద్ర కళ్యాణ మహోత్సవం

**-పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్**

**భీమదేవరపల్లి జనవరి 10 ప్రజా జ్యోతి...**

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వేద బ్రహ్మోత్తములచే కన్నుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో సుంకు కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. సాయంత్రం వేద పండితులు ధ్వజారోహణ కావించి ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపం కు తీసుకొని వెళ్లారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల , లయన్స్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ గౌడ్ , మంత్రి కుటుంబ సభ్యులు,దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త ,ధర్మకర్తలు, దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత,కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు , మాజీ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్,, తదితరులు స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను సమర్పించి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణోత్తములచే భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం లో భీమదేవరపల్లి మండలం తో పాటు ఎలుకతుర్తి , వేలేరు, హుస్నాబాద్, సైదాపూర్, అక్కన్నపేట్, హనుమకొండ, తదితర మండలాల నుండి అనేక మంది భక్తులు కల్యాణంలో పాలుపంచుకొని తిలకించి స్వామివారి కృపకు పాత్రులైనారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి , సామాజిక సేవకురాలు కాంగ్రెస్ నాయకురాలు కర్ణ కంటి మంజులారెడ్డి , మాజీ సర్పంచ్ గుంటి ఓదెలు ,కొత్తకొండ మాజీ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతి లతోపాటు దేవాలయ మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య, వెంకట్ రెడ్డి, మాడిశెట్టి కుమారస్వామి ,ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ,ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య , వేలేరు ఎస్సై కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కంకల సమ్మయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, పూదరి రవీందర్, గుర్రాల మహేందర్



రెడ్డి, అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్,కొలుగూరి రాజు, అనంతుల సత్యనారాయణ, మంద శరత్ చంద్రారెడ్డి, నారగోని నరేందర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ ,కొత్తకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధమల్ల వెంకటేష్, గుర్రాల భాస్కర్ రెడ్డి , చిదురాల స్వరూప,మోహన్, సిద్ధమల్ల రాజమౌళి, అశోక్, నిమ్మచెట్టి రామ్ సుజన్ రావు, రాయిశెట్టి వణేష్, మారెడ్డి తిరుపతి రెడ్డి, నాగరాజు, బుర్ర సమ్మయ్య , కొక్కర కొండ రాజు,బుర్ర రంజిత్ గౌడ్, చంటయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్, కోల సంపత్ ,నారగోని నాగరాజ్, గడల కుమార్ ,రంగు మణిదీప్, తదితరులతోపాటు ధర్మకర్తలు కొంగొండ సమ్మయ్య, కురుమళ్ళ మంజుల, గనబోయిన కొమురయ్య, బత్తిని శ్రీనివాస్, గుగులోతు రాజు నాయక్, పెండ్యాల తిరుపతి, పోలు సంపత్, తల్లం విక్రం, బానోతు కిషన్ నాయక్, బోయినపల్లి ఉమాపతి రావు, దామెరుక్తుల కోటేశ్వర్, కందూరు దేవేందర్ రెడ్డి, అనుకోటి నాగరాజు తో పాటు దేవాలయ అర్చకులు, ఉపప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత్ శర్మ,అర్చకులు తాటికొండ వీరభద్రయ్య , రమేష్ ,వినయ్ శర్మ , సందీప్ శర్మ,శరత్ చంద్ర, శివకుమార్ శర్మ, శశాంక్ శర్మ,, గురు ప్రసాద్, శ్రవణ్ శర్మ, రవిశర్మ, తదితరులతో పాటు సిబ్బంది కొండూరు రవీందర్, మల్లారెడ్డి, శ్రీధర్, రాజేందర్, రాజమౌళి, రాజు తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు మండల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు . హాజరైన భక్తులకు రాంకో సిమెంట్ , మహేశ్వర ఏజెన్సీ వెంకటేశ్వర్లు కొత్తకొండ వారు అన్నదాన నిర్వహించారు.

## విద్యుత్ షాక్ తో వ్యవసాయ కూలీ మృతి

**భీమదేవరపల్లి జనవరి 10 ప్రజా జ్యోతి....** విద్యుత్ షాక్ తో వ్యవసాయ కూలి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం మండలంలోని ముస్తాపూర్ గ్రామం లో ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన కనుకం నాగయ్య వయసు(65) అను అతడు గత 2 సంవత్సరాల నుండి అదే గ్రామానికి చెందిన బొక్కల ఇంద్ర సేన రెడ్డి బావి వద్ద వ్యవసాయ పాలేరు గా పనిచేస్తున్నాడు .రోజు వారి పని నిమిత్తం నాగయ్య తను పని చేస్తున్న పొలం దగ్గరికి ఉదయం 11:00 గంటలకు మొక్క జొన్న పంట కి నీరు పెడుతుండగా విద్యుత్ తీగకు తగిలి షాక్ తో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న ముల్కనూర్ ఎస్సై సాయి బాబు సంఘటన స్థలానికి వెళ్లి మృతుని కుమారుడు కనకం గోపి ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపారు .





## ఆకాశంలో పరుచుకునే హరివిల్లు అవనిపై విరిసి నట్లుగా ముందస్తుగా బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు

**డోర్నకల్ జనవరి 10 (ప్రజాజ్యోతి)...**

డోర్నకల్ పట్టణంలోని బ్రిలియంట్ హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల వేషధారణలో అలరించారు. పల్లెటూరి వాతావరణం మరిపించేలా రంగవల్లులు,భోగి మంటలు వేసి కోలాటలాడరు పొంగల్లు వండారు రకరకాల బొమ్మలతో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ వక్కొంతుల అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర బేగం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాశంలో పరుచుకునే హరివిల్లు అవనిపై విరిసి నట్లుగా.. సంక్రాంతి పండుగ నేపథ్యం.. రంగు రంగుల చు క్కల ముగ్గులు. గొబ్బె మ్మలు, పాల పొంగు, భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు, గంగి రెద్దుల విన్యాసాలు.. తెలం గాణ సంస్కృతి సంప్రదా యాలు ప్రతిబింభించే విధంగా, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు.. భ్రూణ హత్యలను నివారించాలనే సందేశాలతో మహిళలు వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సౌర మాసం జరుపుకునే పండుగని సూర్యుడు మకర రాశి లోకి ప్రవేశించే శుభ ఘడియలే మకర సంక్రమణమని అన్నారు. అది రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలందరూ జరుపుకునే పెద్ద పండుగ అని అన్నారు. ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకునే పండుగ సంక్రాంతి అని అందరూ సుఖసంతోషాలతో ఈ పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.పండుగల విశిష్టతను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలనే ఉద్దేశంతో తమ పాఠశాలలో అన్ని రకాల పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సంబరాలకు శ్రీకారం చుట్టారు. పాఠశాల ఆవరణను రంగవల్లులతో ముంచెత్తారు. ఆటల పోటీల్లో వేషధారణలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బోధకులు బోధనేతర విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

**దామెర, జనవరి 10, ప్రజాజ్యోతి:**

వైభవంగా ఊరుగొండ గ్రామంలో రుక్మిణి సత్యభామ సహిత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు పెద్ద మొత్తంలో ఆలయానికి చేరుకొని ఆలయాన్ని పూలతో అలంకరించి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి రోజున హెూమం, బలిహరణం నిర్వహించారు. సాయంత్రం ఎదురుకోళ్లు, కళ్యాణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్ని వీక్షించారు. ఊరుగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల్లో నమ్మకం ఉంది. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. గోంది నర్సింహా రెడ్డి దంపతులు, జక్కుల రాణి, రవీందర్ దంపతులు, కునాటి రామకృష్ణ రెడ్డి దంపతులు, భజన మండలి సభ్యులు పట్టు వస్త్రాలు, పుస్తెలు, మట్టెలు సమర్పించగా పూజారులు కళ్యాణం నిర్వహించారు. స్వామి వారిని అత్యంత సుందరంగా అలంకరించి కన్నుల పండుగగా కళ్యాణం నిర్వహించారు. 12 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నేడు శనివారం ద్వాదశి రోజున బిందె తీర్థం, హెూమం, బలిహరణం నిర్వహించనున్నట్టు ప్రధాన అర్చకులు తూపురాని శ్రీనివాసా చార్యులు తెలిపారు.



# బాలబాలికల హక్కులు కాపాడడం అందరి భాధ్యత

**సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్**

**దామెర, జనవరి 10, ప్రజాజ్యోతి:**

బాలబాలికల హక్కులు కాపాడడం మన భాధ్యత అని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లింగాధారిత వివక్ష, లింగ సున్నితత్వం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దామోదర్ మాట్లాడుతు.. బాలబాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి ఆలోచనలు, ఆశయాలతో వ్యక్తిగతం గా బలంగా ఎదుగుతారు. భవిష్యత్ లో ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా ఎదుర్కొడం గాని, తప్పని పరిస్థితులలో తల్లి, తండ్రులకు, పాఠశాలలోని ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. భావి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పిల్లల అవసరాలు, హక్కులు కల్పించాల్సిన భాధ్యత మన అందరిది అని అన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు హింసకు దారితీస్తుందని అన్నారు. సర్వోదయ సంస్థ పాఠశాలలో బాలపరిరక్షణ కమిటీ లను ఏర్పాటు చేసి బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా, వారికి సహాయ వ్యవస్థ లపై అవగాహన కల్పించి బాలబాలికల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. 12 మంది విద్యార్థు లతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంఈవో లకావత్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు సర్వో దయ సంస్థ నిర్వహించిన డ్రాయింగ్, వ్యాస రచన, ఉపన్యాస పోటీ లలో ప్రతిభ కనపర్చారని, స్టడీ మెటీరియల్ గెలుపొందారని అభినందనలు తెలిపారు. ఇందులో ఇంచార్జి హెచ్ ఎమ్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు ఉమ మహేశ్వర్ రావు, సుదర్శన దేవి, రమేష్ రెడ్డి, సౌజన్య, రవీందర్, సుధాక్షణ దేవి, వెంకటరెడ్డి, దేవేందర్, సంస్థ నుండి ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, నరేష్ పాల్గొన్నారు.



# ప్రజల ఆదరణ పొందుతున్న ప్రజా జ్యోతి పత్రిక..

**౨-డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ డా.పుప్పాల శ్రీనివాస్.**

**హసన్ పర్తి,జనవరి-10(ప్రజాజ్యోతి):**



ప్రజల ఆదరణ పొందున ప్రజా జ్యోతి పత్రిక అని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజు హనుమకొండ ఆర్టిఓ కార్యాలయంలో హసన్ పర్తి రిపోర్టర్ చట్ల రమేష్ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జ్యోతి పత్రిక ప్రజల ఆదరాభిమానాలతో ఉందని ప్రజలకు అధికారులకు వారిదిగా పత్రికలు పనిచేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు వారోత్సవాలలో భాగంగా పలు సూచనలు సూచిస్తూ 1.వేగం,2. మద్యం తాగి వాహనం నడపడం, 3. దృష్టి మరచి డ్రైవింగ్ చేయడము, 4. అలసట వల్ల,5. ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘన, 6.ప్రమాదకరమైన డ్రైవింగ్, 7. డిఫెన్స్ డ్రైవింగ్ చేయడము, 8. హెల్మెట్ ధరించడం, 9. సీటు బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు అనుసరించి ప్రమాదాలకు దూరంగా ఉండి తమ కుటుంబానికి రక్షణగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంవిఐ రమేష్ రాథోడ్, ఏయంవిఐ లు ఉదయ్, శ్రావ్య లు,కానిస్టేబుల్ నర్మద తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకొని ఆర్టియే కార్యాలయం లో ముగ్గుల పోటీ

**- డిప్యూటీ కమీషనర్ డా శ్రీనివాస్ పుప్పాల**

**హసన్ పర్తి,జనవరి-10(ప్రజాజ్యోతి):**



సంక్రాతి పండుగను మరియు రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఆర్టియే కార్యాలయం లో కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ గారు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ముగ్గుల పోటీలో పలువురు మహిళలు ఉత్సాహంతో పాల్గొని పలు రకాల ముగ్గులతో కార్యాలయంలో పండుగ వాతావరణం సృష్టించారు. ఈ ముగ్గులలో ఒక్కో ముగ్గు ఒక్కొక్క భద్రతా నియమాన్ని సూచిస్తున్నాయి. మద్యం సేవించి వాహనం నడపకూడదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సీటు బెల్ట్ ధరించడం,అతివేగం హానికరం వంటి భద్రతా నియమాలు సూచిస్తూ ముగ్గులు వేశారు. పోటీలో గెలుపొందిన మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులు మౌనిక, సంయుక్త, అనిత లు గెలుపొందారు. మరియు పోటీలో పాల్గొన్న అందరికి కన్సలేషన్ బహుమతులు కమీషనర్ శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యంవిఐ లు రమేష్ రాతోడ్, వేణుగోపాల్, కిషోర్ బాబు ఏయంవిఐ లు ఉదయ్,శ్రావ్య లు ఇతర సిబ్బంది రామకృష్ణ, నర్మద, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**భీమదేవరపల్లి జనవరి 10 ప్రజా జ్యోతి.....** ట్రాక్టర్ ఢీ కొట్ట గా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వేలేరు మండలం లోని ఇచ్చులపల్లి , కన్నారం గ్రామానికి చెందిన మీడిదొడ్డి స్వామి రాజు తన వ్యవసాయ పనులను ముగించుకొని హన్మకొండ లో చదువుతున్న తన పిల్లలను సంక్రాంతి పండుగ సెలవులకి ఇంటికి తీసుకురావడానికి తన బైక్ పై మీడిదొడ్డి రమేష్ తో కలిసి వెళు తుండగా మల్లారం గ్రామ శివారులో రసూల్ పల్లి క్రాస్ రోడ్ వద్ద కొత్తకొండ నుండి అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ వెనుక డబ్బా స్వామి రాజు ఛాతి భాగం లో బలంగా ఢీకొట్టగా అదుపు తప్పి వెనకాలే వస్తున్న కారు కి బైక్ తగిలి ఇద్దరు కింద పడిపోగా స్వామి రాజ్ ఆపస్మరక స్థితి లో ఉండగా వెంటనే రమేష్ 108 కి కాల్ చేయగా అంబులెన్సు లో హనుమకొండలోని హాస్పిటల్ కి తరలించి చికిత్స చేస్తున్న బైక్ నడిపిన స్వామీరాజ్ చికిత్స పొందుతు చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.



## గురుకుల ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి, ప్రిన్సిపాల్ రజిని,

**శాయంపేట జనవరి 10 ప్రజా జ్యోతి :**

గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కోసం విద్యార్థి తల్లిదండ్రులు దరఖాస్తులు చేసుకోవాలని మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రజని ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,జనరల్ గురుకులాల్లో ఇంగ్లీషు మీడియంలో ప్రవేశాలకు ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు ఫిబ్రవరి 1 లోగా ప్రవేశాల కోసం ప్రత్యేక వెబ్ సైట్ నిర్వహించడం జరిగిందని తద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కులం, ఆదాయం సర్టిఫికెట్లు ఆదార్ కార్డు, పుట్టిన తేది సర్టిఫికెట్ ,పోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.




## బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా నరహరిశెట్టి రామకృష్ణ

**శాయంపేట జనవరి 10 ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షునిగా నరహరిశెట్టి రామకృష్ణ ను నియమించినట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంస్థ గత ఎన్నికల అధికారి కడగంచి రమేష్ తెలిపారు. రామకృష్ణ గతంలో 2011లో ఏబీవీపీ మండల అధ్యక్షుడిగా 2013లో యువమోర్చా మండల అధ్యక్షుడిగా 2013 లో గ్రామ వార్డ్ మెంబర్ గా ఎన్నికయ్యారు. 2014లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా 2015 నుండి2018 జిల్లా సహాయ ప్రచార కార్యదర్శిగా 2018 నుండి మండల ప్రధాన కార్యదర్శ పార్టీకి సేవలు అందించారు. ఇప్పుడు మండల అధ్యక్షునిగా ఎన్నిక ఎన్నికయ్యారు. రామకృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతు ల నిషిదర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్ కి పాపన్న యుగంధర్ కి చదువు రామచంద్రారెడ్డి, సభ్యత్వ జిల్లా ప్రముఖ జాన్నె మొగిలి రాష్ట్ర నాయకులు చకిలం రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి మాజీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు తాడికొండ మౌనిక రవికిరణ్ సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్ వనం దేవరాజ్ ఉప్పు రాజు కానుగుల నాగరాజు గంగుల రమణారెడ్డి కొత్తపల్లి శ్రీకాంత్ మంద సురేష్ లాడే శివ మామిడి విజయ్ ఎర్ర రాకేష్ రెడ్డి మరియు బూత్ అధ్యక్షులు కు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో కృషి చేస్తానని రానున్న ఏ ఎన్నికైన బీజేపీ జెండా ఎగిరే వేయడానికి కష్టపడతానని అన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**తాహసిల్దార్ కి మెమోరాండం అందజేసిన భాజపా నాయకులు**



**హసన్ పర్తి,జనవరి-10(ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పెద్ది మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల ఆఫీస్ లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తహశీల్దార్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. ముఖ్యమైన డిమాండ్లు 1.ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీని సంపూర్ణంగా అమలు చేయాలి. 2.కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా ఎకరాకు రూపాయలు 15000 వెంటనే విడుదల చేయాలి. 3.రైతు భరోసాను కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి. 4.మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 అమలు చేయాలి. 6.మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మార్పెల్లి రామచంద్రారెడ్డి,హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్ది కిషన్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, నాయకులు గంట సత్యం, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి సహకరించిన సంపత్ యాదవ్ కు సన్మానం



**భీమదేవరపల్లి జనవరి 10 ప్రజా జ్యోతి..** మండలంలోని ముస్తఫా పూర్ గ్రామంలో గురువారం జరిగిన ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లకు సహకరించిన ముస్తఫాపూర్ గ్రామవాసి శ్రీపతి సంపత్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి వీరన్న నాయక్ ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి శాఖ వారు శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై దివ్య, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేరుపల్లి శాఖ గౌరవ అధ్యక్షుడు అరకాల అజయ్ కుమార్ , మండల అధ్యక్షుడు కోండ్రాజు ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఉప్పుల సంపత్ కుమార్ ఉపాధ్యక్షులు గౌడ చంద్రబాబు సట్ల వెంకటేష్, మాడుగుల సంపత్ ,బొల్లంపల్లి చరణ్ రాజ్, బొల్లపల్లి వీరారెడ్డి గొర్రె బాబు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో ముందుండాలి, సీఐ రంజిత్ రావు

**శాయంపేట జనవరి 10 ప్రజా జ్యోతి:** యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో ముందుండాలని పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైసింగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రీడలు మానసికొల్లా సాన్ని పెంపోండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేశ్వర్ సంఘం సభ్యులు సూర్య, అఖిల్, రింకు, శశి, భాను క్రీడాకారు లు పాల్గొన్నారు.



# నూరు శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

**– గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**
**– జనవరి 31 నాటికి 60 శాతం పన్నుల సేకరణ లక్ష్యం**
**– వార్డుల వారిగా పన్నుల వసూళ్లు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిని రెవిన్యూ అధికారులతో సమీక్షించిన మేయర్**



**వరంగల్ సిటీ, జనవరి 10 (ప్రజాజ్యోతి):** నూరు శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేయర్ సర్కిళ్ల, వార్డుల వారిగా ఆస్తి, పన్నుల సేకరణ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, నివాస గృహాలు వాణిజ్య సంస్థల నుండి వసూలు చేసిన పన్నుల వివరాలు వార్డుల వారిగా అడిగి తెలుసుకున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.114 కోట్ల 44 లక్షల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 42 కోట్ల 59 లక్షల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్ధంగా సమష్టిగా కృషి అన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెల చివరి నాటికి 60 శాతం పన్నుల సేకరణ జరగేలా అంకితభావంతో కృషి చేయాలన్నారు. అందుకు రోజువారీ, వారం వారిగా లక్ష్యాలను బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్ఐలకు కేటాయించి, లక్ష్యాన్ని సాధించేలా ఆర్ఓ లు, ఉప కమిషనర్లు, అదనపు కమిషనర్ నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో సమాంతరంగా నీటి పన్ను సేకరణపై శ్రద్ధ వహించాలన్నారు. బిల్ కలెక్టర్లు కోరిన మేరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పన్నుల సేకరణలో టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, పిఓఎస్ మెషిన్ల మరమ్మతులు, మెషీన్లు అన్ని డివిజన్లలో అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఐటి మేనేజర్ ను మేయర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్ష ఇప్పటివరకు జిడబ్ల్యూఎంసీ పరిధిలో 93 శాతం సర్వే పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న, డివిజన్లలో లేనివారిని పిలిపించి వివరాలు సేకరించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని మేయర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కృష్ణా రెడ్డి, రవీందర్, పన్నుల అధికారి శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేష్,ఆర్ఓ లు శ్రీనివాస్, శహజాది బేగం, యూసుఫ్ ఉద్దీన్, ఆర్ ఐ లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఖిలా వరంగల్ మండల అధ్యక్షునిగా తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఎన్నిక

**వరంగల్ సిటీ, జనవరి 10 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షునిగా నగరంలోని రంగశాయిపేటకు చెందిన తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ సిఫార్సు మేరకు జిల్లా బిజెపి నాయకుల సహకారంతో తూర్పు నియోజకవర్గంలోని (37,38,41,42 డివిజన్ల) ఖిలా వరంగల్ మండల అధ్యక్షులుగా తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా అర్జున్ గౌడ్ మాట్లాడుతూ నాయొక్క ఎన్నికకు సహకరించిన వరంగల్ జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు, మరియు వారి అమూల్యమైన ఓటు వేసి ఎన్నుకున్న డివిజన్ అధ్యక్షులకు, బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. మండల పరిధిలో నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరుస్తూ బిజెపి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ అభివృద్ధి కొరకు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

**రఘునాథపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి)**



రఘునాథపల్లి లయన్స్ క్లబ్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ మర్కాలా యాది రెడ్డి, జోనల్ చైర్మన్ లయన్ కూరెల్లి ఉపేందర్ లు హాజరైనారు. లయన్ హరిశంకర్ రెడ్డి సహకారంతో రఘునాథపల్లి ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కరీం కొంద ప్రదీప్, పూర్వపు అధ్యక్షులు పండి శంకర్ రెడ్డిమంచోజు లక్ష్మీనారాయణ,కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అజంజాహీ కార్మిక భవన పరిరక్షణకు లక్ష సంతకాల సేకరణ

**– అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ సిటీ, జనవరి 10 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని వెంకట్రామ జంక్షన్ వద్ద గల అజంజాహి కార్మిక భవన్ అన్యాక్రాంతం కాకుండా కాపాడడానికి బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ స్థానిక మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి ఇదే కార్మిక భవన స్థలాన్ని ఒక బడా వ్యాపారవేత్త నిర్మించనున్న కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. అప్పుడు వరంగల్ భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు ఇతర వివిధ పార్టీల నాయకులు అందరూ కలిసి ఆ యొక్క పనులను అడ్డుకున్నప్పుడు కొండ మురళి అది కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నారన్న విషయం తెలవదు, కార్మికుల కోసం నేను ఎల్లవేళలా శ్రమిస్తా. వారికోసం నా సొంత డబ్బులతో భవనం నిర్మిస్తానన్నాడు. అప్పుడు అందరం స్వాగతించాం. కానీ ఇప్పటికీ పనులు ప్రారంభం చేయకుండా, అదే బడా వ్యాపారవేత్తకు సలహాలు సూచనలు అందిస్తూ హైకోర్టు నుండి స్టే తెచ్చుకునే విధంగా అధికార అహంతో వారికి సలహాలు ఇస్తున్న విషయం తెలిసి అఖిలపక్ష ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష సంతకాలు సేకరించి, అదే హైకోర్టు వెళ్లి భారతీయ జనతా పార్టీ మరియు కార్మికులతో కలిసి స్థలాన్ని అజంజాహి కార్మికులకు చెందే విధంగా పోరాడుతం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, కర్ని రవీందర్, మరియు కార్మిక భవన పరిరక్షణ కమిటీ సభ్యులు ఆకెన వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల లక్ష్మణ్, డాక్టర్ కొణతం కృష్ణ, గంగుల దయాకర్, గంజి సాంబయ్య మాటేటి అశోక్ కుమార్ మరియు బిజెపి ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## గ్రామాలలోవిద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

**రాయపర్తి, జనవరి 10. ప్రజా జ్యోతి**

ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని టీజీ ఎన్పిడీసీఎల్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్ వి వేణుగోపాల చారి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామ శివారు లోని సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సిబ్బంది ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలను అందించాలని అన్నారు. అనివార్య కారణాల విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో అధికారులు తక్షణమే స్పందించి మరమత్తులు చేసి నాణ్యమైన విద్యుత్ అందించే విధంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె రమేష్, డి ఈ భిక్షపతి, ఏ ఈ లు పెద్ది రవళి రెడ్డి,తరుణ్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో శరత్ బాబుకు ప్రథమ బహుమతి

**వరంగల్ సిటీ, జనవరి 10 (ప్రజాజ్యోతి):**



భారతీయ విద్యా భవన్ నేవీ ముంబాయి వారు నిర్వహించిన జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో వరంగల్ నగరం శంభునిపేట ప్రాంతానికి చెందిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ వనం శరత్ బాబు కు రెండు విభాగాలలో మొదటి బహుమతి రావడం జరిగింది. ‘పండుగ’ మరియు మ్యూజిక్ అండ్ క్లాసికల్ డాన్స్ విభాగాలలో ఈ అవార్డులు అందుకున్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన వేలాది చిత్రాలలో రెండు విభాగాలలో మొదటి బహుమతులు గెలుపొందారని నిర్వాహకులు శరత్ బాబు కు సమాచారం అందించారు. ఇట్టి బహుమతులు జనవరి 19న ముంబయిలో జరిగే కార్యక్రమంలో అవార్డు మరియు నగదు పురస్కారంను అందుకోనున్నారు. ఈ సందర్భముగా రంగశాయిపేట, శంభునిపేట ప్రజలు మరియు స్థానికులు బజ్జూరి మధుసూదన్, రావుల బాలరాజు, పోతు రమేష్ బాబు, ఎలుగు ఉపేందర్, బజ్జూరి ప్రభాకర్, బక్కి వేణు, మండల నరసింహ రాములు తదితరులు అభినందనలు తెలిపారు.

## సెయింట్ అగ్నెస్ హై స్కూల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**డోర్నకల్ జనవరి 10 (ప్రజాజ్యోతి)...** డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని సెయింట్ ఆగ్నెస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను కరస్పాండెంట్ ఆంథోని ప్రిన్సిపాల్ హెలెన్ రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో, ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ ఆంథోని ప్రిన్సిపాల్ హెలెన్ రాణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి, ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి, ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

